జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం - ప్రజాల కోసం
## నిజామాబాద్
బుధవారం 23 సెప్టెంబర్ 2024 www.prajajyothinews.com పేజీలు :03

## నగరంలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పర్యటన

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మంగళవారం నిజామాబాద్ నగరంలో విస్తృతంగా పర్యటించారు.నీలకంఠేశ్వరాలయంలో ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ మాతృమూర్తిని పరామర్శించారు. ఆమె ఇటీవల మోకాలి శస్త్ర చికిత్స చేసుకున్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ ఆవరణలో ఉన్న ఖాళీ ప్రదేశాన్ని సందర్శించారు. ఖాళీ ప్రదేశంలో త్వరలోనే క్రీడాకారులకు ఉపయోగపడేలా స్టేడియాన్ని నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తామన్నారు. అక్కడే ఉన్న జర్నలిస్టులతో కాసేపు ముచ్చటించిన మహేశ్ గౌడ్ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## బీఆర్ఎస్, కాంగ్రెస్ లు
# దొందు దొందే
### అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



ప్రజాజ్యోతి నిజామాబాద్ బ్యూరో

బీఆర్ఎస్ డబుల్ బెడ్ రూం అని మోసం చేస్తే కాంగ్రెస్ ఇందిరమ్మ ఇళ్ళు అని ప్రజలను మోసం చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని 10 ఏళ్ళు యావత్ తెలంగాణ ప్రజలని మోసం చేసి ఒక్క ఇల్లు కూడ పేదోనికి ఇవ్వని ఘనత బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ కె దక్కుతుందన్నారు.అలాంటి పాలన వొద్దని తెలంగాణ ప్రజలు మార్పు కావాలని కాంగ్రెస్ 6 గ్యారంటీలు,ఐదు డిక్లరేషన్లు,వందల హామీలను చూసి కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెడితే 100 రోజుల్లో అమలు చేస్తానన్నా హామీలు 10 నెలలు గడుస్తున్న ఇచ్చిన గ్యారంటీలకు దిక్కు లేదన్నారు. పోయినోడు డబుల్ బెడ్ రూమ్ అని మోసం చేస్తే వీడు ఇందిరమ్మ ఇండ్లు అంటు తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని మండిపడ్డారు. నిజామాబాద్ అర్బన్ లో కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు శిథిలావస్థకు చేరుకున్నాయని,దీంతో అవి కాస్త అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినాయన్నారు. ఇందిరమ్మ ఇండ్లు దేవుడు ఎరుగు కనీసం కట్టిన ఇళ్ళైన బాగు చేసి అర్హులైన వారికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని పక్షాన అర్హులైన వారందరితో త్వరలోనే బిజెపి పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతాం అని హెచ్చరించారు. తెలంగాణాలో రైతన్నలు తలలు పట్టుకునే పరిస్థితి ఉందని,రైతన్నలను నిండా ముంచింది కాంగ్రెస్ పార్టీ అని, 2 లక్షల రుణమాఫీ ఏకకాలంలో అని,రైతు భరోసా గ్యారంటీ కింద రైతులకు,రైతు కూలీలకు 15వేలు,12 వేలు అని పంట బోనస్ అని అన్ని బోగస్ మాటలు చెప్పి ఇప్పటికి వాటి ఊసే లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ కు నిజామాబాదు కాంగ్రెస్ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వడం పై ఉన్న శ్రద్ద జిల్లా అభివృద్ధిపై లేదని ఏద్దేవా చేసారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి,సీనియర్ నాయకులు నాగోల్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



### తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధి
## లక్ష్యంగా పనిచేయాలి
### - సీఎం వెల్లడి

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి : తెలంగాణ యూనివర్సిటీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలని వీసీ యాదగిరి రావుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీసీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం యాదగిరిరావు మంగళవారం ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు. అందుకే విద్యారంగంలో విశేషమైన అనుభవం ఉన్న ప్రొఫెసర్లను పారదర్శకంగా వీసీలుగా నియమి ంచామని తెలిపారు. త్వరలోనే యూనివర్సిటీల్లోని సమస్యలను పరిష్కరిస ్తామన్నారు. తెలంగాణ విశ్వవిద్యాలయ అభివృద్ధికి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో పనిచేసి.. రాష్ట్రంలోనే మోడల్ వర్సిటీగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ మాజీ ఏసీపీ సస్పెన్షన్

ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్




గతంలో నిజామాబాద్ టాస్క్ ఫోర్స్ ఏసీపీగా విధులు నిర్వర్తించిన విష్ణుమూర్తి పై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు డీజీపీ కార్యాలయం నుంచి మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇటీవల బదిలీపై వెళ్లిన సీపీ కల్మేశ్వర్ ఈనెల 11న డీజీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు. విచారణ అనంతరం ఏసీపీపై వేటుపడింది. డిచ్ పల్లి ఏడో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ గా పని చేసిన విష్ణుమూర్తి ఏడాది క్రితం డిప్యూటేషన్ పై టాస్క్ ఫోర్స్ కు వచ్చారు. టాస్క్ ఫోర్స్ పై ఆరోపణల నేపథ్యంలో మాజీ సీపీ కల్మేశ్వర్ ఆ విభాగాన్ని ప్రక్షాళన చేశారు.

### నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల
## విద్యార్థిని కు గోల్డ్ మెడల్



### తప్పులను కప్పి పుచ్చుకోవడా నికే
## కేటీఆర్ విమర్శలు
### కేటీఆర్ ట్వీట్ పై రియాక్ట్ అయిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



# నరాల రత్నాకర్ మాతృమూర్తి కి పరామర్శ



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరాల రత్నాకర్ మాతృమూర్తిని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పరామర్శించారు. ఆమెకు ఇటీవల మోకాలు కీలు మార్పిడి ఆపరేషన్ జరిగింది. మహేష్ కుమార్ గౌడ్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటామని పేర్కొన్నారు. నాయకులు గడుగు గంగాధర్, సునీల్ రెడ్డి, జావిద్ అక్రం, బబ్లుఖాన్, రాంభూపాల్, బీఎల్ రాజు, రఘువీర్ సింగ్, మహేందర్ ఉన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ద్విచక్ర వాహనం చోరి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ క్రైమ్ :**నిజామాబాద్ నగరంలోని ఒకటవ పోలీస్ స్టేషన్ పరిధిలో గల నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో నుంచి ద్విచక్ర వాహనం చోరి అయ్యింది. నగరంలోని దుబ్బా ప్రాంతానికి చెందిన రాజు తన భార్య అనారోగ్యం కారణంగా సోమవారం ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. ఈ మేరకు ఆస్పత్రి ఆవరణలోని పార్కింగ్ స్థలంలో తన ద్విచక్ర వాహనాన్ని నిలిపి ఆస్పత్రి లోపలికి వెళ్ళాడు. అనంతరం తిరిగి వచ్చి చూసేసరికి బైక్ లేదు. దీంతో బాధితుడు నగరంలోని ఒకటవ టౌన్ పోలీసులకు ఆశ్రయించారు. ద్విచక్ర వాహనం కోసం ఎక్కడ వెతికిన ఆచూకీ తెలియలేదు. బాధితుడు ఒకటవ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్లమ్మకు బోనమెత్తిన గౌడ కులస్తులు.



**బోధన్ ప్రతినిధి అక్టోబర్ 22(ప్రజాజ్యోతి ):**
రెంజల్ మండలం లోని సాటాపూర్ గ్రామంలో సోమవారం రోజున ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించిన సందర్బంగా బోనాలను గ్రామంలో ఊరేగించి డప్పు వాయిధ్యాల మధ్య అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజాలు నిర్వహించారు.ఈ సందర్బంగా అమ్మవారి ని పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు,మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్, అబ్బాగోని గంగాధర్ గౌడ్, లక్ష్మి నర్సయ్య గౌడ్, గంగ గౌడ్, బాలగౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, భారత్ గౌడ్,గ్రామ పెద్దలు,కుర్మా సాయిలు, మధు, రాజు, సంతోష్, నగేష్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎం సీ వైస్ చైర్మన్ జంగిటి రాంచందర్ ను సన్మానించిన నాళేశ్వర్ గ్రామస్థులు

ప్రజాజ్యోతి, బోధన్ ప్రతినిధి:



నవిపేట్ మండలం బినోల గ్రామానికి చెందిన జంగిటి రాంచందర్ ను నిజామాబాద్ జిల్లా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఎన్నికైన రాంచందర్ ను తన స్వగ్రమం బినోల లో శాలువతో సన్మానించి,అబినందనలు తెలిపారు. ఈ సందర్బంగా సోసైటి చైర్మన్ మాట్లాడుతు మారుమూల ప్రాంతమైన బినోల గ్రామానికి చేందిన రాంచందర్ ని రైతు బిడ్డ గా గుర్తించి ప్రభుత్వం జిల్లా మార్కేట్ కమిటి వైస్ చైర్మన్ గా ఎన్నిక చేసినందుకు రాంచందర్ కి ప్రత్యేక అబినందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాళేశ్వర్ గ్రామానికి చేందిన సోసైటి చైర్మన్ మగ్గరి హన్మండ్లు,మాజి సర్పంచ్ ద్యాగ సరీన్,చిన్నదోడ్డి నవిన్,తోట రమేష్,కుమ్మరి కృష్ణ లు ఉన్నారు.

# ఎస్.సి.టి.పి.సిల స్పోర్ట్స్ మీట్ - 2024 ను ప్రారంభించిన ఇంచార్జ్ పోలీస్ కమీషనర్








**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:**నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని ఎడపల్లి లోని జాన్కంపేట్ గ్రామ శివారులోని పోలీస్ శిక్షణ కేంద్రంలో స్టయిపాండరీ క్యాడెటు ట్రేయిని కానిస్టేబుల్స్ కు 9 నెలల శిక్షణ కాలంలో భాగంగా " స్పోర్ట్స్ మీట్ 2024?కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సి.హెచ్. సింధుశర్మ హాజరయ్యారు. ముందుగా ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ పరేడ్ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పతాకావిష్కరణ చేసి,?జ్యోతి ప్రజ్వాలన చేసి శాంతి పావురాలను ఎగురవేసి ఈ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పోలీస్ విభాగంలో విధినిర్వాహణలో క్రీడలు అనేవి ఎంతో అవసరమైనవని,మనం అందరం ఎంతో కఠినమైన పరిస్థితి ఎదుర్కొన వలసి వస్తుందని,మనకు ఎన్నో రకాల సమస్యలు ఎదురవుతాయని వాటి నుండి మన శ్యాంతి పొందాలంటే క్రీడలు ఎంతో అవసరం అన్నారు. క్రీడల కోసం ప్రతి ఒక్కరు కొంత సమయం కేటాయించాలని,ఇక్కడ శిక్షణ పొందుతున్న సిబ్బందిలో ఎంతో మంది మంచి క్రీడాకారులు ఉన్నారని,వారు ఇంకా మంచి నైపుణ్యతగావించి జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కోసం కృషి చేయాలన్నారు. ప్రస్తుతం ఈ సి.టి.సి యందు సైబరాబాద్ నుండి వచ్చిన 250 మంది ట్రెయినింగ్ తీసుకుంటున్నారని అందరి దృష్టి సైబరాబాద్ మీద ఉంటుందని కావున ఈ శిక్షణ కాలంలో మంచి " క్రమశిక్షణతో " కూడిన శిక్షణను ఇవ్వడం జరుగుతుందన్నారు.మీకు ఎలాంటి క్రీడల యందు శ్రద్ధ ఉంటే వాటిలో ముందంజలో ఉండడానికి కృషి చేయాలని,ప్రతీ ఒక్కరికి ఆరోగ్యమే మహాబాగ్యం కోసం కృషి చేయాలని ప్రతీ ఒక్కరికి వారి వారి జీవన శైలీలో ఎన్నోరకాల మార్పులు వచ్చాయని,వారి ఆహారపు అలవాట్లలో కూడా ఎన్నోరకాల మార్పులు వచ్చాయని,పోలీస్ వృత్తి అనేది ఒక టీమ్ వర్క్ గా విధులు నిర్వహించాల్సి వస్తుందని, ఈ టీమ్ వర్క్ అనేది ముఖ్యంగా ఈ క్రీడల వలన వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిటిసి ప్రిన్సిపాల్ అదనపు పోలీస్ కమీషనర్ ( అడ్మిన్) శ్రీ బి.కోటేశ్వర రావు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు గెలుపుకోసం పోరాడుతునే ఉండాలని,ఈ క్రీడల వలన క్రమశిక్షణ,ఒక పనిలో అంకితాభావంతో ఉండాలని,సక్సెస్ కోసం కృషి మొదలగునవి నేర్చుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం నుండి వచ్చిన క్రీడాకారులకు మన నిజామాబాద్ లో కోచింగ్ క్యాంప్ నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం అని,క్రీడాకారులు ఈ క్యాంప్ చక్కగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో అదనపు డి.సి.పి ( ఎల్ అండ్ ఓ ) జి. బస్వారెడ్డి,సి.టి.సి ఎ.సి.పి ( వైస్ ప్రిన్సిపాల్ ) మస్తాన్ అలీ,స్పెషల్ బ్రాంచ్ ఎ.సి.పి ఎస్. శ్రీనివాస్ రావ్,ఎ.ఆర్ ఎ.సి.పి శ్రీ నాగయ్య, బోధన్ ఎ.సి.పి పి. శ్రీనివాస్,సి.ఐ శివరాం,ఆర్.ఐ శ్రీపాల్, రిజర్వు ఇన్స్పెక్టర్,ఆర్.ఎస్.ఐలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# న్యాయవాదూల సంక్షేమం కోసం కృషి

**- కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్**




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పట్ట భద్రుల ఎం ఎల్ సి ఎన్నికల సందర్భంగా కరీం నగర్ మాజీ మేయర్ న్యాయవాది రవింధర్ సింగ్ నిజామాబాద్ బార్ అసోసియేషన్ సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా న్యాయవాదులతో కలిసి ఆయన మాట్లాడుతూ రాబోయే నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ మెదక్ జిల్లాల పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలని ఎం ఎల్ సి ఎ ఎన్నికల్లో తాను పోటీ చేయనున్నట్లు తెలిపారు న్యాయవాదుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని న్యాయవాదుల సంక్షేమం కొరకు డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు న్యాయవాదుల హెల్త్ ఇన్సూరెన్స్ ఏర్పాటు కోసం కృషి తోపాటునిరుద్యోగ నిరుద్యోగుల సమస్య పరిష్కారానికి చేస్తానని పేర్కొన్నారు తనకు మద్దతు తెలుపాలని కోరారు ఈ కార్యక్రమంలోనిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు సీనియర్ న్యాయవాదులు రాజ్కుమార్ బండారి కృష్ణ ఆనంద్ ఆర్ జగదీశ్వర్ రావు పిడుగు రవిరాజ్ పడగల వెంకటేశ్వర్ చింతకుంట సాయి రెడ్డి మధుసూదన్ రావు రత్నాకర్ రెడ్డి మంజీత్ సింగ్ బండారు నరసయ్య డేవిడ్ మాణిక్ రాజ్ ఆశా నారాయణ భానుచందర్ విశ్వక్ సేన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## సి ఎస్ సి ఆధార్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన అదనపు కలెక్టర్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదర్శ నగర్ లో సి ఎస్ సి ఆధార్ సేవ కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎస్ కిరణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ...కామన్ సర్వీసు సెంటర్ ద్వారా నెలకొల్పబడిన సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలనందించాలని సూచించారు ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నిటికి ఆధార్ ముఖ్యమని ప్రజలు సైతం ఈ ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నిజామాబాదు మున్సిపల్ కమిషనర్ మకరందు ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్లు నాగార్జున (నార్త్), బాలరాజు ( సౌత్ ), ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్తిక్, %జూజ% జిల్లా మేనేజర్ గౌతమ్ మ్యాకల పాల్గొన్నారు.



### నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల

# విద్యార్థిని కు గోల్డ్ మెడల్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల ఈఎన్టీ విభాగం విద్యార్థిని ఎన్.లావణ్య గోల్డ్ మెడల్ సాధించింది. కేఎన్ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నిర్వహించిన ఈఎన్టీ సబ్జెక్టులో ఎంబీబీఎస్ నాలుగో సంవత్సరం విద్యార్థిని లావణ్య రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచింది. ఈనెల 20న హైదరాబాద్లో జరిగిన సౌత్ జోన్ ఏఓఐ (ఈఎన్టీ) సదస్సులో బంగారు పతకం అందుకుంది. ఈ సందర్భంగా జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. ప్రతిమారాజ్ విద్యార్థినికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డా.హరీష్ స్వామి, ఇన్చార్జి విభాగాధిపతి, అసోసియేట్ ప్రొఫెసర్ డా. కాత్యాయిని, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా

### పదవిని తిరస్కరించిన గడుగు



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** తెలంగాణ అగ్రికల్చర్, ఫార్మర్ వెల్ఫేర్ కమిషన్ సభ్యుడిగా నియమితులైన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ ఆ పదవిని తిరస్కరించారు. ఆయనను ఏడుగురు సభ్యుల్లో ఒక సభ్యుడిగా నియమిస్తూ వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. సీనియరైన తనను సభ్యుడి పదవికి పరిమితం చేయడంపై సీనియర్లకు ఇచ్చే గౌరవం ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేయగా.. కాంగ్రెస్ అధిష్ఠానం ఆయనతో చర్చిస్తోంది. అధిష్టానం తనను గుర్తించడం లేదని గడుగు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో కూడా తనకు కీలక పదవులను ఇవ్వకుండా, ఇప్పుడూ అలానే వ్యవహరించడం పట్ల ఆయన అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం.

### నుడా చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన యువజన నాయకుడు కొంగరి లవన్ కుమార్..



**ప్రజాజ్యోతి నిజామాబాద్ సిటీ:** నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన నుడా చైర్మన్ కేశ వేణు ను యువజన నాయకుడు లవన్ కుమార్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనూప్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి** బీజేపీ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా పరిశీలకులు కోటపాటి నర్సింహనాయుడు అన్నారు. మంగళవారం నందిపేటలోని పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సభ్యత నమోదుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ్యత్వ నమోదుపై దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గంగోని సంతోష్, డొంకేశ్వరం మండల అధ్యక్షుడు సురేందర్, మాజీ ఎంపీటీసీ రాజు, గాండ్ల నర్సాగౌడ్ ప్రధాన కార్యదర్శి సాయికుమార్, పటేళ్ల రాజు, బీజేవైఎం ఉపాధ్యక్షుడు నాగ సురేష్, గంగాధర్, శ్రీనివాస్,మల్లయ్య, తారక్, ముత్తిరెడ్డి,హరీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పులను కప్పి పుచ్చుకోవడా నికే కేటీఆర్ విమర్శలు

### కేటీఆర్ ట్వీట్ పై రియాక్ట్ అయిన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయాక తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేస్తున్నారని టి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేటీఆర్ ట్వీట్ పై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ రియాక్ట్ అయ్యారు. రాష్ట్ర ఆదాయం ఏ అంశాల్లో తగ్గిపోయిందో కేటీఆర్ సమాధానం చెప్పాలన్నారు.గత బీఆరేస్ ప్రభుత్వం 8 లక్షల కోట్ల అప్పు చేసిందని,ఆ అప్పుకు రాష్ట్ర రాబడిలో కేవలం 60 శాతం మాత్రమే వడ్డీ కట్టడానికి సరిపోతుందన్నారు.ఇబ్బడి ముబ్బడిగా తీసుకొచ్చిన అప్పులతో ప్రజలపై భారం పడుతుందని,కాలేశ్వరం ప్రాజెక్టు వయాబుల్ కాదని తెలిసినా రూ. 1.20 వేల కోట్లు బీ ఆర్ ఎస్ ఖర్చు చేసిందన్నారు. బీఆరేస్ పాలనలో అవసరం లేని చోట్ల కూడా బడ్జెట్లు పెట్టి తద్వారా కమిషన్లు దోచుకున్నారని విమర్శించారు.దీనివల్ల కేసీఆర్ కుటుంబం తప్ప తెలంగాణలో ఏ కుటుంబం బాగుపడలేదన్నారు. అందుకే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారన్నారు.ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజాపాలన జరుగుతుందని,హైడ్రా కూల్చివేతలో మీ ఎమ్మెల్యేలు కబ్జాలు చేశారనే విమర్శలు చేస్తున్నారాఅని ప్రశ్నించారు.కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు కాంగ్రెస్ పార్టీ నేత అయినా వారి కట్టడాలు కూల్చివేసామని హైడ్రాకి తన,మన భేదాలు ఉండవన్నారు.ఎవరి కట్టడాలు అక్రమంగా ఉన్న కూల్చివేయడమే ప్రధాన ఎజెండా హైడ్రాదన్నారు.

**. . . కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం - టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

హత్య రాజకీయాలు తెలంగాణ సంస్కృతి కాదని, ఎవరు ఎవరిని హత్య చేసిన,దాడులు చేసిన ప్రజాస్వామ్యంలో మంచిది కాదన్నారు. హత్య పై కమిషనర్ తో మాట్లాడుతానని,దోషులను తక్షణమే శిక్షించాలని,హత్య రాజకీయాలు ఎవరు ప్రేరేపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు


# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలి......

### బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నవాతే ప్రతాప్










**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలని నిజామాబాద్ కలెక్టరేట్ ముందు బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు నవాతే ప్రతాప్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సంక్షేమ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు కలెక్టరేట్ ముందు పెండింగ్ లో ఉన్న 8000 కోట్ల రూపాయలు స్కాలర్షిప్ల ఫీజు నెంబర్స్ మెంట్ విడుదల చేయాలని ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు అనే మాటకు అర్థం లేకుండా పోతుంది విద్యార్థులపై చిన్నచూపు చూస్తే సహించేది లేదన్నారు. విద్యార్థులతో పెట్టుకుంటే ఎన్నో రాష్ట్ర ప్రభుత్వాలు పుట్టగతులు లేకుండా ప్రభుత్వాలే కూలిపోతాయన్నారు. అంతేకాకుండా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని లేని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వల్లకాటి వెంకటేష్, గణేష్ యాదవ్, శేఖర్ ,వెంకట్, శ్రీను, శ్రావణ్, చైతన్య, శివ, నరేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి :** సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ అన్నారు. నగరంలోని కోటగల్లీలో గల జీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మార్చి 2025 లో నిర్వహించే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కరీంనగర్ స్థానం నుంచి తాను పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పట్ల తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు సేవాలా నాయక్, సాయి రెడ్డి, అర్ వి ఎం గౌడ్, జెంసింగ్, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు కృపాల్ సింగ్, వెనిగళ్ళ సురేష్, ఉపాధ్యాయ బృందం బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.